COMMUNIST PARTY OF INDIA (MARXIST)

ANDHRA PRADESH COMMITTEE

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం :

విజయవాడ
తేది : 28.08.2015

ఉల్లి, కందిపప్పు ప్రజాంపిణీ వ్యవస్థ ద్వారా సరఫరా చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తోంది. ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఆగష్టు 31న రాస్తారోకోలు నిర్వహించాలని పిలుపునిస్తున్నాం.

రాష్ట్రంలో ఉల్లిపాయలు, కందిపప్పు ధరలు రోజురోజుకి పెరుగుతున్నాయి. వాటిని అదుపు చేయడానికి అవసరమైనంత ఉల్లిని, కందిపప్పుని ప్రజలకు అందుబాటులో వుంచడానికి ప్రభుత్వం తగు చర్యలు చేపట్టకపోవడం శోచనీయం. ఇరవై రూపాయలకు కిలో చొప్పున రైతు బజార్లలో నామమాత్రంగా అమ్మకం ప్రారంభించారు. ఉల్లి కోసం భారీ క్యూలు, కొందరు మహిళలు సొమ్మసిల్లిపోవడం వంటి అంశాలు మీడియాలో రోజూ వస్తున్నాయేగానీ సరుకు సరఫరాకు చర్యలు లేవు. ఇప్పటికైనా రాష్ట్రంలోని రేషన్ షాపుల్లో ఉల్లిపాయలు 5కిలోలు, కందిపపప్పు 2 కిలోలు పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. అక్రమ నిల్వలను వెలికి తీయాలని, అక్రమ వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి